
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 2 ఏప్రిల్ 2024
5
తిరుపతి



'ఉపాధి' కూలి రూ.300 : పీడీ శ్రీనివాస్



ప్రజాశక్తి - ఏర్పేడు

మండలంలోని సీతారాంపేట పంచాయతీలో జరుగుతున్న పర్కులేషన్ పాండ్ పూడిక తీత పనులను డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సి.వి. శ్రీనివాస్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి కూలీలతో మాట్లాడారు. ఈ వేసవిలో ఎండలు తీవ్రమవుతున్నందువలన ఉదయం 6 గంటలకు పని మొదలుపెట్టి కొలతల ప్రకారం పనిచేసి 10 గంటల కల్లా పని విడిచి పెట్టాలని, పని వద్ద తాగునీరు, నీడ, గ్రామంలోని ఏఎన్ఎం సహకారంతో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టె వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతుల బోర్లలో, బావులలో మీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాలలో ఫారం పాండ్లు తవ్వి వర్షపు నీటిని ఒడిసి బట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమాదికారి అవిలాల దేవరి, ఈసీ బాలాజీ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత పాల్గొన్నారు.



పొలాలకు 'పవర్' కట్

9 గంటల విద్యుత్ ఉత్తిదే... 2 గంటలు అనధికారిక కోతలు

మాది రైతు ప్రభుత్వం..వ్యవసాయానికి తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తాం..ప్రతి ఎకరా తడిసేలా చేస్తామన్న సర్కారు మాటలు వట్టి నీటిమూటలే అయ్యాయి. తిరుపతి జిల్లాలో ఎక్కడా తొమ్మిది గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగడం లేదు. దీంతో చేతికందొచ్చిన పంటలు నిలువునా ఎండుతున్నాయి. ఓ వైపు చెరువుల్లో నీరు నిండుకుంది. తెలుగుగంగ కాలువలోనూ నీటి ప్రవాహం లేదు. కనీసం బోర్లు, బావుల ద్వారానైనా కళ్లముందే ఎండిపోతున్న పంటలను తడుపుకుని కాపాడుకుందామంటే అనధికార కరెంట్ కోతలు రైతుల ఆశకు కళ్లెం వేస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు మండలాల్లో ఈ ఏడాది రబీలో అధిక మొత్తంలో వరి, వేరుశెనగ, పుచ్చ, దోస, చెరుకు, మినుము పంటలు వేశారు. పేరుకేమో 9 గంటల విద్యుత్ సరఫరా .. నిజానికి 7 గంటలే ఇస్తుండటంతో చేతికందే పంటలు నిలువునా ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి.

9 గంటలు సరఫరా చేస్తున్నాం: వాసు రెడ్డి, ఈఈ, తిరుపతి

వ్యవసాయానికి 7 గంటలే సరఫరా అందుతోందన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయానికి 9 గంటలు నిరంతర నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. సాంకేతిక సమస్యలు ఉన్న రోజు మాత్రమే గంటల్లో కోత పడుతోంది. వ్యవసాయానికి 7 గంటలే సరఫరా అందించాలన్న నిబంధన ఏమీ లేదు. అలా ఎక్కడైనా జరిగితే, రైతులు ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతాం.

కంటి ముందే పంట ఎండుతోంది: రవి, రైతు

వ్యవసాయానికి ఏడుగంటల విద్యుత్ సరఫరా చేస్తున్నప్పుడు అంతా బాగానే ఉండేది. అయితే రెండు నెలలుగా ఏడు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారు. దీంతో పుచ్చ, వేరుశెనగ పంటలకు సాగునీటిని అందించడం కష్టతరమవుతోంది. లక్షలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తున్నాం. వాటికి సాగునీరిందించలేకపోతే ఎలా. అధికారులు పునరాలోచించాలి.



ఎండుతున్న వేరుశెనగ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గతంలో వ్యవసాయానికి ఏడు గంటల విద్యుత్ సరఫరా ఇస్తుండేవారు. అది కూడా పగలూ, రాత్రి అన్న తేడా లేకుండా ఉండేది. దీంతో రాత్రిళ్లు మోటార్లు వేసేందుకు వెళ్లి రైతులు విద్యుత్ షాక్‌కు, పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటనలు కోకొల్లలు. అంతేకాకుండా వ్యవసాయానికి 6 నుంచి 7 గంటల సరఫరా సరిపోకపోవడంతో దాన్ని 9 గంటలకు పెంచారు. అది కూడా రైతులు ప్రమాదాల బారినపడకుండా పగటి పూట మాత్రమే సరఫరా అందేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ఏడాది ఫిబ్రవరి 8వ తేదీ నుంచి తిరుపతి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయానికి కేవలం 7 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఫిబ్రవరి 8వ తేదీకి ముందు వారానికో షిఫ్టు చొప్పున ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, ఇంకో వారం ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటలకు వరకు నిరంతరం 9 గంటల విద్యుత్ సరఫరా వ్యసాయానికి అందేది. దీంతో ఎంతోకొంత పంటలను తడుపుకునేందుకు వీలు చిక్కేది. అయితే ఫిబ్రవరి 8వ తేదీ నుంచి వ్యవసాయానికి 7 గంటలే విద్యుత్ సరఫరా చేస్తుండటంతో చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అయితే ఈ కోతలన్నీ అనధికారిక కోతలేనని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం మాత్రం 9 గంటలు సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నా వాస్తవానికి ఎస్పీడీసీఎల్ అధికారులు ఆ విధంగా సరఫరా చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. వేసవి దృష్ట్యా విద్యుత్ ఉత్పత్తి తగ్గి వ్యవసాయానికిచ్చే సరఫరాలో కొత్రీ పెట్టినట్లు చెప్పుకుంటున్నారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా అందని కారణంగా తొట్టంబేడు, కేవీబీపురం, బుచ్చినాయుడకండ్రిగ, శ్రీకాళహస్తి రూరల్, ఏర్పేడు మండలాల్లో వందలాది ఎకరాల వేరుశెనగ పంటలు ఎండుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

సాగునీటి ప్రాజెక్టుల సాగదీతా ఓ కారణమే!

నియోజకవర్గంలో సాగు, తాగునీటి కొరత తీర్చేందుకు చేపట్టిన బృహత్తర ప్రాజెక్టుల పనులు పూర్తి కాకపోవడం కూడా ఒకరకంగా కరువుకు ఆజ్యం పోస్తున్నాయి. సోమశిల-స్వర్ణముఖి, మల్లిమడుగు, బాలాజీ రిజర్వాయర్ పనులు పూర్తయితే నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరందే ఉండేది. రైతులు కరెంట్‌పై ఆధారపడి ఉండే వారు కాదు. చేతికొచ్చిన పంటలు ఎండేవి కావు. ఇప్పటికి సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టు పనులు 80 శాతం పనులు పూర్తి చేసుకోగా, తక్కిన ప్రాజెక్టుల పనులు 25 శాతానికే పరిమితమయ్యాయి. శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు రేణిగుంట, తిరుపతి ప్రాంతాలకు సాగు, తాగునీరందించాలన్న లక్ష్యంతో పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాలోని రాపూరు వద్ద ఉన్న సోమశిల-కండలేరు ప్రాజెక్టు నుంచి శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు వద్ద ఉన్న స్వర్ణముఖి బేసిన్‌లోకి నీటిని తరలించడంలో భాగంగా 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఎస్ఎస్‌కెనాల్‌ను ప్రారంభించారు. సుమారు రూ.369 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభమయ్యాయి. నెల్లూరు జిల్లాలోని రాపూరు, ఢక్కిలి, వెంకటగిరి, బాలయపల్లితో పాటు చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల్లో ప్రత్యక్షంగా 12 వేల ఎకరాలకు, పరోక్షంగా 90 వేల ఎకరాలకు సాగునీరందించడం లక్ష్యం. అదేవిధంగా పైన పేర్కొన్న మండలాలతో పాటు రేణిగుంట, తిరుపతిని కలుపుకుని 0.21 టీఎంసీల తాగునీటిని సరఫరా చేయడం కూడా మరో లక్ష్యం. సరిగ్గా 100 కిలీమీటర్ల మేర కాలువను తవ్వాల్సి ఉంది. ప్రారంభంలో పనులు బాగానే జరిగినా రాను రాను పనులు నత్తను తలపిస్తున్నాయి. ఢక్కిలి మండలంలో రిజర్వ్ ఫారెస్టు, వైల్డ్‌లైఫ్ వివాదాలు, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో భూ వివాదాలతో పాటు నష్టపరిహార వివాదాలు ఎస్ఎస్‌కెనాల్ పనులకు మోకాలడ్డుతున్నాయి. ఏదో విధంగా సాగునీటి ప్రాజెక్టులకు అడ్డంకులు తలెత్తుతుండటంతో రైతుల ఆశలకు బ్రేకులు పడుతున్నాయి. తమ కన్నీటిని తుడిచే వారే లేరా..? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు సరిగా కరెంట్ ఇవ్వరు..కనీసం ప్రాజెక్టులనైనా పూర్తి చేయరంటూ మండిపడుతున్నారు.

అవ్వ తాతల పింఛన్లతో ఆటలొద్దు : అఖిలపక్షం



గూడూరులో టిడిపి ప్రెస్‌మీట్

ప్రజాశక్తి - యంత్రాంగం

పింఛన్ల పంపిణీలో పొలిటికల్ చీప్‌ట్రిక్స్ ప్రయోగించొద్దని అఖిలపక్షం నేతలు విజ్ఞప్తి చేశారు. గతంలో నగరపాలక సంస్థ, మున్సిపాలిటీ, పంచాయతీ సిబ్బంది ద్వారా అనేక సంవత్సరాల పాటు పట్టణాలలో, గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగిందని, ఎన్నికలు పూర్తయ్యే వరకూ వాలంటీర్లను దూరం పెట్టి, పాత పద్ధతిలో త్వరితగతిన పింఛన్లు అందించేలా ఎపీ చీఫ్ సెక్రటరీ దృష్టి సారించాలని రాయలసీమ పోరాట సమితి నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేవారు. ఎన్నికల సంఘం ఆదేశాలనున బూచిగా చూపి ఉద్దేశపూరకంగా పింఛన్లు అందకుండా, ఆలస్యం చేసే కుట్రను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగలో ఒకటో తేదీనే పింఛన్లు ఇంటింటికి ఇవ్వాలని టిడిపి మండల ప్రెసిడెంట్ సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఎంపిడిఒ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలంలో 5,262 పింఛన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. మండల ఆఫీసుల్లోనూ, సచివాలయాల్లోనూ 140 మంది ఉద్యోగులు ఉన్నారని, వీరి ద్వారా ఇంటింటికీ యథావిధిగా పింఛన్లు అందజేయాలని కోరారు. గూడూరులో ఎన్‌డిఎ కూటమి టిడిపి అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో 8-15 మంది సిబ్బంది పనిచేస్తున్నారని, వీరి ద్వారానే పింఛన్లు ఇంటింటికి ఇవ్వాలని కోరారు. గూడూరు నియోజకవర్గ పరిధిలో 40వేల మందికి పైబడి పెన్షన్ మొత్తం 10 కోట్ల 62 లక్షల రూపాయలు ఏప్రిల్ ఒకటో తేదీన చెల్లించాల్సి ఉండగా, ట్రెజరీ ఖాతాలో జమయ్యిందో లేదో రుజువు చేయాలని సవాల్ విసిరారు. వెంకటగిరిలో ఈనెల మూడో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకూ పింఛన్లను పంపిణీ చేస్తామని మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వరరావు తెలిపారు.

కండువాల 'జాతర'

మొన్న వైసిపిలో.. నిన్న టిడిపిలో



'సేమ్ టు సేమ్' అభ్యర్థులే మార్పు

ప్రజాశక్తి - రామచంద్రాపురం

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలంలో పార్టీల మార్పులు, కండువాలు మార్చుకోవడంలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. మండలంలోని చిట్టతూరు కాలేపల్లి పంచాయతీ వైసీపీకి కంచుకోట. అలాంటి కంచుకోట గ్రామాలలో టిడిపి పాగా వేసింది. ఆ పంచాయతీలో టిడిపిలోకి చేరికలు బాగా జరిగాయి. కానీ వైసీపీ నాయకులు రాజకీయ పార్టీలకు తటస్థంగా ఉన్న వ్యక్తులను తాయిలాలు, డబ్బు ఆశ చూపి కండువాలు మెడలో వేసి పార్టీ మారినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. చిట్టత్తూరు గ్రామానికి చెందిన గోవిందయ్య, నాగరాజు , చెంచు కష్ణయ్య. ముని కుమార్ యాదవ్ శుక్రవారం స్థానిక వైసీపీ నాయకుల ప్రోద్భలంతో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తామని మాయమాటలు చెప్పి వైయస్సార్సీపీలో చేరినట్లు మెడలో పార్టీ కండువాలను చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వేసి పార్టీలో చేరినట్లు ప్రకటనలు చేశారు. కానీ 10 గంటలు దాటకముందే మండల వైసీపీ నాయకుల మాటలు నమ్మలేని సత్యాలని గ్రహించిన ఆ నలుగురు ఆదివారం ఉదయం 10 గంటలకు చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిడిపి తోనే అభివద్ధి సంక్షేమం, ప్రజా పాలన సాధ్యమని వారు పేర్కొన్నారు. దీంతో ఆ నలుగురిని వైసీపీలో చేర్పించిన నాయకుల పరువు ప్రతిష్టలు గంగలో కలిసిపోయాయి. టిడిపిలో చేరిన ఫోటోలు చూడగానే మండల వైసీపీ నాయకులు ఖంగు తిన్నారు.

తిరుపతిలో 'ఆరిన' చిచ్చు

ఎట్టకేలకు సుగుణమ్మ మద్దతు



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతిలో జనసేన కూటమి అభ్యర్థిగా ఆరణి శ్రీనివాస్‌ను ప్రకటించినప్పటి నుంచి టిడిపిలో మాజీ ఎంఎల్ఎ ఎం.సుగుణమ్మ ఆధ్వర్యంలో చిచ్చు రగులుతూనే ఉంది. మీడియా వేదికగా ఎం.సుగుణమ్మ ఆరణి శ్రీనివాస్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు. అయితే టిడిపి అధినేతలు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, అచ్చెంనాయుడు జోక్యంతో ఒకింత మెత్తబడిన ఎం.సుగుణమ్మ ఆరణి శ్రీనివాసులుకు మద్దతు ఇస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. ఆరణి శ్రీనివాసులు సోమవారం ఎం.సుగుణమ్మ ఇంటికి స్వయంగా వెళ్లి మద్దతు కోరారు. అనంతరం మీడియాతో ఎం.సుగుణమ్మ మాట్లాడుతూ పొత్తులో భాగంగా తిరుపతి ఎంఎల్ఎ టికెట్ జనసేనకు కేటాయించారని, కలసికట్టుగా టిడిపి శ్రేణులంతా ఐక్యంగా ఎన్నికల్లో పనిచేయాలని ఆదేశించారు. వైసిపి ఐదేళ్ల అరాచక పాలనకు స్వస్తి పలికారు. ఎన్నికల్లో ఆరణి శ్రీనివాస్‌ను గెలిపించుకుని మహాకూటమికి కానుక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కష్ణ యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, ఆనంద్ యాదవ్, బ్యాంక్ శాంతమ్మ, చినబాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసు సతీమణి సత్యవతి పాల్గొన్నారు.

ఓటుహక్కుకు చివరి అవకాశం



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా ఓటుహక్కు పొందేందుకు అర్హులని, ఈనెల 14లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇదే చివరి అవకాశమని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ లక్ష్మీశ అన్నారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా, మరికొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలువడి నామినేషన్ల పర్వం ప్రారంభం కానుంది. ప్రజాప్రతినిధులను ఎన్నుకోడానికి ఓటే వజ్రాయుధం కాబట్టి, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 14లోపు అందే దరఖాస్తులను మాత్రమే పరిశీలిస్తామని స్పష్టం చేశారు. పది రోజుల్లో పరిశీలించి, మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు. సోమవారం ఎన్నికల సంసిద్ధత, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సంసిద్ధతకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ పెంచల కిషోర్, ఈఆర్ఒ అదితిసింగ్, నిశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఇండియా వేదిక' అభ్యర్థులను గెలిపించండి : సిపిఐ



ప్రజాశక్తి -తిరుపతి సిటీ

దేశ భద్రత, ప్రజాస్వామ్య రక్షణకై జరగనున్న ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ రెడ్డి పిలుపునిచ్చారు సోమవారం స్థానిక బైరాగి పట్టెడలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి జిల్లా విస్తత స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కి అప్రజాసామిక పద్ధతులలో పరిపాలన సాగిస్తూ ఓ భయానిక వాతావరణాన్ని సష్టిస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టులు చేసి నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మోడీ జగన్ ప్రభుత్వాలను రానున్న ఎన్నికలలో ఓడించి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మురళి, ఏ రామానాయుడు, ఎస్ నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షులుగా వెంకటేష్ గౌడ్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్తిరుపతి యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులుగా కే వెంకటేష్ గౌడ్ నియామక పత్రాన్ని తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి అందించారు. గత ఆరు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు గుర్తించి కే వెంకటేష్ గౌడ్‌ను తిరుపతి నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన కేంద్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ చింతామోహన్‌కు, నగర అధ్యక్షులు యార్లపల్లి గోపికి ధన్యవాదాలు తెలిపారు.

వివాహేతర సంబంధాలు

కూలుతున్న కాపురాలు

జీడీనెల్లూరులో వెటర్నరీ అసిస్టెంట్ ఆత్మహత్య

బైరెడ్డిపల్లిలో భార్యాబిడ్డల్ని వదిలేసిన వైనం

వివాహేతర సంబంధాలతో కాపురాలు కూలడమే కాదు... కొన్ని ఘటనల్లో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.. రామచంద్రాపురం మండలం అనుప్పల్లికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్ ఆత్మహత్య ఘటనలో పెళ్లయిన ఆమెతో ప్రేమలో పడి, ఆ ప్రేమ ఎక్కడ దక్కదోనన్న 'వెర్రి' తలకెక్కి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇక బైరెడ్డిపల్లిలో పెళ్లయి 14 ఏళ్ల తరువాత ఈశ్వర్ అనే యువకుడు 17 ఏళ్ల యువతితో ప్రేమలో పడి కాపురాన్ని వదిలేసి 'లేచిపోయిన' ఘటన ఆ కుటుంబాన్ని వీధిన పడేసింది. ఈ రెండు ఘటనల్లోనూ 'ప్రేమ' వెర్రితలలు వేసి ఒకరి ప్రాణం తీయగా, మరోచోట కుటుంబం వీధిన పడింది.



వివాహితతో సంబంధం పెట్టుకుని దక్కలేదని ఆత్మహత్య

ప్రజాశక్తి - రామచంద్రాపురం, బైరెడ్డిపల్లి

ప్రేమ వ్యవహారంలో ప్రేమించిన ప్రియురాలు దూరమైందని. ప్రియురాలే తన ప్రాణంగా భావించిన వెటర్నరీ అసిస్టెంట్ ప్రేమ కుమార్ (26) మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం ఎస్ఆర్ పురం లో జరిగింది. స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలం, యమ్మాపురం గ్రామ సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ప్రేమ కుమార్ అదే సచివాలయం పరిధిలోని ఓ వివాహిత మహిళ వాలంటీర్ తో ప్రేమ పారాయణం సాగించాడు. ఆ వాలంటీర్ కుటుంబ సభ్యులు వీరిద్దరి ప్రేమ వ్యవహారాన్ని తెలుసుకొని కొంతకాలం క్రితం ఆ మహిళను వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేయించి బెంగుళూరు కి పంపించేశారు. దీంతో వెటర్నరీ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్ బెంగళూరుకు వెళ్లిపోయిన ప్రియురాలితో చరవాణిలో (ఫోన్లో) మాట్లాడుకుంటూ కాలం గడిపాడు. అయితే ఇటీవల అదే సచివాలయంలో పనిచేసే వెల్ఫేర్ అసిస్టెంట్ తో అక్రమ సంబంధం పెట్టుకుందేమోనని అనుమానం ప్రేమ కుమార్ కు ఏర్పడింది. ఈ అనుమానంతో ప్రేమ కుమార్ వెల్ఫేర్ అసిస్టెంట్ పై ఘర్షణకు పాల్పడినట్లు స్థానికుల అంటున్నారు. ఆదివారం సెలవు కావడంతో ప్రేమ్ కుమార్ తన ఫోన్ నుండి బెంగళూరులో ఉన్న ప్రియురాలికు అనేకమార్లు ఫోన్ చేసి మానసిక ఒత్తిడికి గురై ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ ప్రియురాలు రాత్రి 11 గంటల నుండి 140 సార్లు ప్రేమ్ కుమార్ కి ఫోన్ చేసింది. ఫోన్ తీయలేదు. అప్పటికే మతి చెందాడు. గ్రామస్తులు సోమవారం ఉదయం ప్రేమ కుమార్ ఉరి వేసుకుని చనిపోయిన విషయాన్ని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. సచివాలయ సిబ్బంది ప్రేమ్ కుమార్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ప్రేమ్ కుమార్ తండ్రి సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రాజా కుళ్లయప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రేమ కుమార్ ది హత్యా..... ఆత్మహత్య అనేది అనుమానాస్పదంగా ఉందని ప్రేమ కుమార్ తల్లిదండ్రులు స్థానికులు అంటున్నారు. ఈ ఘటనలతో రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీ ఉప్పలివంకలో విషాదఛాయలు అలముకున్నాయి. కె.సుబ్రమణ్యం, లక్ష్మమ్మలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ప్రేమ్‌కుమార్ పెద్దకుమారుడు. తండ్రి సుబ్రమణ్యం కాసిరాయి కొట్టి కష్టపడి డబ్బులు సంపాదించి పిల్లలను చదివించాడు. సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు సంతోషపడ్డారు. అయితే అతని మరణం వారిని తీవ్రంగా కుంగదీసింది.

భార్యాబిడ్డలను వదిలేసిన ఈశ్వర్

బైరెడ్డిపల్లి మండలంలోని తావడ కుప్పం గ్రామంలోని సుబ్బన్న కుమారుడు ఈశ్వర్‌కు, ఆంజప్ప కుమార్తె వసంతమ్మకు 14 ఏళ్ల క్రితం పెద్దల సమక్షంలో పెళ్లయ్యింది. వీరికి ప్రతాప్ (12), మాధవి (10) పిల్లలు ఉన్నారు. అయితే ఈశ్వర్ అదే గ్రామానికి చెందిన 17 ఏళ్ల అమ్మాయితో ప్రేమ వ్యవహారం నడిపి, రెండు వారాల క్రితం ఎక్కడికో వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న అమ్మాయి తండ్రి సుబ్రమణ్యం తన కుమార్తె మార్చి 19వ తేదీ నుంచి కనబడటం లేదని ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కృష్ణయ్య కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మార్చి 31న ఆదివారం ఈశ్వర్‌ను అరెస్టు చేశారు. మొదటి భార్య వసంతమ్మకు, పిల్లలకు న్యాయం చేయాలని అంగన్‌వాడి యూనియన్ లీడర్లు జ్యోతి, వెంకటరత్నలు పోలీసు స్టేషన్ చేరుకుని వసంతమ్మకు మద్దతుగా నిలిచారు. అమ్మాయి తండ్రి ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. అమ్మాయి మైనర్ కావడంతో 'హోం'కు తరలించినట్లు తెలిపారు.



17 ఏళ్ల బాలికను ప్రేమ పేరుతో తీసుకెళ్లి కుటుంబాన్ని వీధిన పడేసిన ఈశ్వర్ కుటుంబం



వైకల్యం అభివృద్ధికి ఆటంకం కారాదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వైకల్యం అభివృద్ధికి ఆటంకం కారాదని శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని బ్రైట్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ లో సోమవారం మొదటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ బుద్ధి మాంద్యం కలిగిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. వీరికి వ్యాయామంతో పాటు చదువుకునేందుకు కావలసిన వసతులను కల్పించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది బుద్ధిమాంద్యం కలిగిన వారు , అంగవైకల్యం కలిగిన వారు ఎన్నో అద్భుతాలు సష్టించి చరిత్రపుటల్లో నిలిచినట్లు గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో స్పీచ్ థెరపిస్ట్ కే.సూర్య వెంకట సాయి, దంత వైద్యులు శివ ప్రసాద్, చార్టర్డ్ అకౌంటెంట్ శశి పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



ప్రజాశక్తి - తిరుమల

శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ దశలోకి, ప్రైమరీ నుండి హైస్కూల్ దశలోకి వెళ్లే విద్యార్థులకు వారిలో ఉత్సాహాన్ని అవగాహనను కల్పించే విధంగా శ్రీ చైతన్య టి.ఎస్. ఎన్.పురం. పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సురేష్ ముఖ్యఅతిథిగా , ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, ఉప ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న లక్ష్మీ, డాక్టర్ ఆర్ ఐ మోహన్ బాబు, డీన్ రాజశేఖర్ పిల్లలను అభినందించి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

ఘనంగా 'మాపిల్' స్కూల్ వార్షికోత్సవం



ప్రజాశక్తి -తిరుపతి సిటీ

మాపిల్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ భారతి, ఇంగ్లీష్ క్వస్ట్ అధినేత మనోజ్ కుమార్, కరస్పాండెంట్ కవిత సునీల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఎంఆర్ పల్లి సర్కిల్ సమీపంలోని న్యూ బాలాజీ కాలనీలో ఏర్పాటు చేసిన మాపిల్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు విద్యతోపాటు, విలువలను, మానసిక ధైర్యాన్ని నింపుతూ విజ్ఞానవంతులుగా తయారు చేయడంలో తమ ఉపాధ్యాయ బందం నిరంతరం కషి చేస్తుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాలలోను రాణించాలని, ఆ దిశగా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడంలో మాపిల్ స్కూల్ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ దుర్గాబాలాజీ పాల్గొన్నారు.

రైలు కింద పడి ఉపాధ్యాయుడు మృతి



ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు పట్టణం లోని గూడూరు రైల్వే జంక్షన్ లో ప్రమాదవశాత్తు కాలు జారి రైలు కిందపడి ఒక ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది . రైల్వే పోలీసుల సమాచారం మేరకు నెల్లూరులో నివాసం ఉంటున్న కష్ణ ప్రసాద్ (40) గూడూరు మండల పరిధిలోని వెందోడు గ్రామం పాఠశాలలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం నెల్లూరు నుండి గూడూరుకు రైలు లో ప్రయాణిస్తూ ఉపాధ్యాయుడు కష్ణ ప్రసాద్ ప్రమాదవశాత్తు కాలుజారి రైలు కిందపడి మరణించారు . ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రైల్వే పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

వడగాల్పులపై హెచ్చరికలు జారీ చేయండి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: రాష్ట్ర సచివాలయం నుండి ఫించన్లు పంపిణీ, వడగాడ్పులపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, తాగునీరు, ఉపాధి హామీ పనులు,విద్యుత్ సరఫరా పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వీడియో సమావేశం నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డా జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ముందు రాష్ట్రంలో పించన్ల పంపిణీకి సంబంధించి సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి పింఛన్ల పంపిణీపై సవరించిన మార్గదర్శక ఆదేశాలను జారీ చేస్తామని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఎండ వేడిమి, వడగాల్పులు అధికం అవుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులను, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వడగాల్పులపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో ముఖ్యంగా పెద్దఎత్తున ప్రచారం చేసి అవగాహన కల్పించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, బోర్లు ఫ్లషింగ్, మరమ్మత్తులు చేపట్టాలని, ఉపాధిహామీ పనులను ఉదయం సమయంలో చేపట్టేలా ఉండాలని, పని ప్రదేశాల్లో తగిన నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, డి ఎల్ డి ఓ సుశీల దేవి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ , డిఆర్‌డి ఎ ఎ పీడీ ప్రభావతి పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీలో 'మీతోనే మీ మోహిత్' కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, మళ్లీ జగన్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ బాధ్యులు అశోక్ కుమార్ రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

బాలాయపల్లి : కార్యకర్తలు నుంచి నాయకులు సైనికులు పని చేద్దామని మండల వైసిపి కన్వీనర్ వెందోటి. కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం మండలంలోని పిగిలాం పంచాయతీలో వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ వైసిపి శాసనసభ అభ్యర్థిగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి ఓ సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు వేమూ రు. వెంకటర మణా రెడ్డి, తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కాటూరు రామ తులసి, పార్టీ సీనియర్ నాయకుడు గురవయ్య నాయుడు వైసిపి సీనియర్ నాయకులు పిగిలాం ఉప సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు, శ్రీహరి నాయుడు, మావిళ్ళపల్లి మస్తాన్, మామిళ్ళపల్లి సుబ్బా నాయుడు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై సమీక్ష



ప్రజాశక్తి -పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని తాళ్వా యిపాడు గ్రామంలో రెవెన్యూ అధికారి కెవిఆర్వి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచనలు , సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ ఎలాంటి భయాందోళనలు, ప్రలోభాలకు లోను కాకుండా ఎలాంటి అరాచక కార్యకలాపాలకు పాల్పడకుండా తమ ఓటును ప్రశాంతంగా సద్వినియోగం చేసుకోవాలని దానికి పోలీస్ శాఖ వారు మేము పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మునుస్వామి, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, ఏ ఎస్ ఓ .మోహన్, జూనియర్ అసిస్టెంట్ అమల, వీఆర్వోలు రమేష్ ,కళ్యాణి ,వంశీ, గ్రామ పెద్దలు రమణయ్య ,కే .వీరకుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవోదయకు మౌనిక ఎంపిక



ప్రజాశక్తి -ఏర్పేడు: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాట్రకాయలగుంట లో 5 వ తరగతి చదువుతున్న సి.మౌనిక 6 వతరగతి కోసం నవోదయ పవేశ పరీక్ష రాసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నవోదయ పాఠశాలకు ఎంపికైంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అమ్మాయి నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి ఎ.దయాకర్ విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయురాలు కల్పన, తల్లిదండ్రులను అభినందించారు. ఎంపికైన విద్యార్థినికి నవోదయ విద్యాలయం, వలసపల్లిలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య లభిస్తుందని, భవిష్యత్తులో మౌనిక ఉన్నత చదువు అభ్యసించి ఉన్నత అధికారి కావాలని మండల విద్యాశాఖాధికారి ఎ దయాకర్ ఆశీర్వదించారు.

రమణయ్య నాయుడు అంత్యక్రియల్లో నేదురుమల్లి

ప్రజాశక్తి - బాలాయపల్లి : మండలంలోని సుబ్రహ్మణ్యం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వల్లభనేని రమణయ్య నాయుడు సోమవారం మృతి చెందారు. అంత్యక్రియలలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ ఛైర్మెన్, వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిపి ఛైర్మన్ వెందోటి మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి రమేష్ చౌదరి, బాలాయపల్లి మండలం వైసిపి అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు వేమూరు వెంకటరమణారెడ్డి, బాలాయపల్లి పాస్ అధ్యక్షుడు వల్లంటి రాంబాబు, నిడిగల్లు పీస్ సిస్ రంగనాథం వైసిపి నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, సర్వేపల్లి సురేష్, వెంగమాంబపురం గ్రామ సర్పంచ్ బాపన వెంకటసుబ్బయ్య, లోక్ నాయుడు ఉన్నారు.

ఆర్టీసీ డిపో గ్యారేజ్ తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :



బస్సులను తనిఖీ చేస్తున్న పుత్తూరు ఆర్టీసి డిపో మేనేజర్ ప్రశాంతి

'అధికారులకు కనిపించదా?' అనే శీర్షికతో ఓ పత్రికలో ప్రచురితమైన వార్తపై డిపో మేనేజర్ ప్రశాంతి స్పందించారు. డిపో మేనేజర్ పుత్తూరు భద్రతా దళ విభాగం సిబ్బంది విచారణలో పుత్తూరు డిపో కు సంబంధించిన ఏపీ 39జెడ్ 0166 బస్సు గ్యారేజ్ లోకి 31 వ తేదిన కలెక్షన్ కమింగ్ అయినప్పుడు 1వ తేదీన సర్వీస్ కు వెళ్లినప్పుడు డిపో లో జరిగిన విచారణలో ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన స్టిక్కర్లు, పోస్టర్, బ్యానర్ గానీ బస్సులో లేవని తేలిందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనల మేరకు తాము ప్రత్యేకమైన పరిశీలనలో ఈ విషయమై నిఘా వుంచామన్నారు.



అగ్నిప్రమాదం కారణంగా దగ్ధమవుతున్న పూరి గుడిసె

పూరిల్లు దగ్ధం

అయోమయంలో పేద కుటుంబం

ప్రజాశక్తి - పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని పునబా క కండ్రిగ గ్రామంలో డేగా .కవిత కు చెందిన పూరిల్లు ఎవరూ లేని సమయంలో సోమవారం సాయంకాలం 7.30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు గమనించేలోగా వేడి వల్ల మంటలు ఆర్పే ప్రయత్నం చేయలేక ఫైర్ ఆఫీసుకు సమాచారం అందించినప్పటికీ సకాలంలో వారు సంఘటనా స్థలానికి చేరుకోలేకపోవడంతో మంటలు ఆర్పేవారు లేక పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల పైగా ఆస్తి నష్టం సంభవించిందన్నారు. నిరుపేద రాళ్లని ఈమె భర్త లేక ఓ చిన్న పాపతో కాలి పని చేసుకుని జీవనం సాగిస్తోందని స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పెళ్లకూరు ఎస్సై శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుకాసురుల బరి తెగింపు!

- అడ్డుకుంటే దాడి - అధికారుల నిర్లక్ష్యంతో యథేచ్ఛగా సాగుతున్న రవాణా

ప్రజాశక్తి - పిచ్చాటూరు : పిచ్చాటూరు మండలం పులి కుంద్రం నదీ పరివాహక ప్రాంతంలో ఇసుకాసులు బరితెగించి యథేచ్ఛగా రవాణాకు పాల్పడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడికి పాల్పడు తున్నారు. పట్టించుకోవాల్సిన పోలీసులు, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుండడంతో ఇసుకాసుల ఆగడాలకు అడ్డు, అదుపూ లేకుండా పోతోంది.

యథేచ్ఛగా ఇసుక రవాణా

కొంతమంది బడా నాయకుల కను సైగల్లో రెవెన్యూ శాఖల నిర్లక్ష్యంతో రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా ఇసుకను తరలించి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నా వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోవడంలేదని పులిగుంద్రం గ్రామ ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు పరిస్థితిని వివరించినా ఇదే పరిస్థితి కొనసాగుతోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ప్రశ్నించిన పులి కుంద్రం రైతులపై అధికార పార్టీకి చెందిన నాయకులు దాడులకు పాల్పడ్డారని ఆ గ్రామస్తులు వాపోయారు. కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలు సంపాదించుకుంటున్నారని గ్రామంలో విమర్శలు జోరుగా సాగుతున్నాయి. ఒక ప్రభుత్వ వచ్చినందుకే రెచ్చిపోతున్న అధికార పార్టీ నాయకులు మళ్లీ



గతంలో స్వాధీనం చేసుకున్న ట్రాక్టరు (ఫైల్ ఫోటో)

అధికారంలోకి వస్తే ఎలా రెచ్చి పోతారోనని పులి గుంద్రం గ్రామ ప్రజలు, రైతులు భయాందోళనకు గుర వుతున్నారు. పోలీసు లు గతంలోనూ ఇసుక ట్రాక్టర్‌తో పోలీస్ స్టేషన్ వరకు తీసుకువచ్చి పంచాయితీ చేసుకొని ఇసుక ట్రాక్టర్‌ను పంపివేశారని స్థానికు లు తెలిపారు. ఆ రోజే ఆ అధికార పార్టీ నాయకులను పోలీసులు శిక్ష విధించి వుంటే నేడు ఇలాంటి దారుణాలు జరిగేవి కావని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. రైతుపై దాడికి పడిన అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని పులిగుంద్రం గ్రామ ప్రజలు, రైతులు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ



అధికార పార్టీకి చెందిన వెంకటేష్‌పై కేసులు పెట్టాం. వారికి ఫైన్ వేసి చలానా కట్టి వెళ్లారు. మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నాం. ఇకపై ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.

- వెంకటేశ్వర్లు, పిచ్చాటూరు ఎస్ఐ

పద్మావతి ఉమెన్స్ డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ, పిజి కళాశాల, టీటీడీ, తిరుపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు టి నారాయణమ్మ యూజీసీ నాక్ పీర్ టీం కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ ను కళాశాల స్టాఫ్ కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కళాశాల స్టాఫ్ కౌన్సిల్ అధ్యక్షులు డా. ఉమా రాణి మాట్లాడుతూ వివిధ కళాశాలలు, యూనివర్సిటీల ప్రామాణికతను నిర్ణయించే నాక్ పీర్ టీం కమిటీ సభ్యులుగా ప్రిన్సిపాల్ ఎన్నికవడం కళాశాలకు గర్వకారణం అన్నారు. నారాయణమ్మ కళాశాల వార్డెన్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబరుగా, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ స్టడీ సెంటర్ కు అధ్యక్షులుగా వ్యవహరించారన్నారు. సైకాలజీ విభాగాధిపతి డా. భద్ర మణి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ డా. టి. నారాయణమ్మ నాక్ పీర్ టీం కమిటీ సభ్యులుగా సందర్శించబోయే విద్యాసంస్థ లలోని ఉన్నత



అంశాలను గ్రహించి, మన కళాశాలలో కూడా ప్రవేశపెట్టడానికి అవకాశం ఉందన్నారు. టిటిడి కళాశాలల్లోనే ప్రప్రథమంగా నాక్ పీర్ టీం కమిటీ సభ్యులుగా డా.టి. నారాయణమ్మ ఎన్నికయ్యారని అన్నారు. కళాశాల యూనియన్ ఇన్చార్జి డా. భువనేశ్వరి ప్రసంగిస్తూ డా. టి. నారాయణమ్మ యస్.వి. ఆర్ట్స్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా వున్నపుడు ఆ కళాశాలకు నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించటానికి విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హేమలత, డా.జయశ్రీ, హాస్టల్ వార్డెన్ డా. విద్యుల్లత, డా. పద్మజ, డా. వసుధ, సూపరింటెండెంట్ శాంతి, విమలా దేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలతో కంపెనీల సుస్థిరత

- మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ కే ప్రకాష్ సాయి

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): నూతన ఆవిష్కరణలతో కంపెనీలు సుస్థిరతను సాధించవచ్చునని మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ కే ప్రకాష్ సాయి అన్నారు. చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని సాయినాథ నగర్ లో వెలసిన మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఒకటవ అంతర్జాతీయ 3 రోజుల సదస్సును సోమవారం ప్రారంభించారు. ఈ సదస్సులో నావిగేషన్ ద ఫ్యూచర్ ట్రెండ్స్, స్టాటజీస్ ఫర్ సస్టైనబుల్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ ప్రకాష్ సాయి మాట్లాడుతూ 'కంపెనీల జీవితం, మనుగడ స్థిరమైన దృక్పథం' అనే అంశాలను చక్కగా వివరించారు. కంపెనీలు పర్యావరణం, సామాజిక బాధ్యతలతో స్థిరత్వం, లాభదాయకాలను సమతుల్యం చేసుకోవాలని సూచించారు. విజయాలను ఆవిష్కరించడంలో ఖర్చులను నియంత్రణ చేయడంలో కంపెనీలు స్థిరత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు డిమాండ్ ను బట్టి ఉత్పత్తిని చేసుకోవాలని సూచించారు. గౌరవ అతిథి



మాట్లాడుతున్న మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ కే ప్రకాష్ సాయి

తిరుపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ టీచర్స్ సంస్థ ప్రొఫెసర్ భాను శ్రీ రెడ్డి మాట్లాడుతూ సస్టైనబుల్ ఎంటర్ పెన్యూమార్ షిప్ ఫర్ పీపుల్ ప్లేస్, లాభదాయకతపై తన అనుభవాన్ని పంచుకున్నారు. దీర్ఘకాలిక విజయ సాధన కోసం నిర్దిష్ట అభ్యసనాలను కార్పొరేట్ పాలనను అనుసరించాలన్నారు. మరో అతిథి ఎంబియు రిజిస్టర్ డాక్టర్ సారథి యువ వ్యాపార నాయకులు, వ్యవస్థాపకులు నవీన ఆవిష్కరణలపై సుస్థిరత సాధించాలన్నారు. ఎంబీయూ స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎం సురేష్ బాబు అతిథులకు స్వాగతం పలికారు. ఈ అంతర్జాతీయ సదస్సు నూతన ఆలోచనల మార్పిడికి, తెలివైన ఉపన్యాసాలకు, వినూత్న అన్వేషణలకు వేదిక కానుందన్నారు. అతిథులను సన్మానించి, మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ బి వెంకటేష్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ కులదీప్ కుమార్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ డిక్రుపావతి, విశ్వవిద్యాలయంలోని పలు విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మా కుటుంబాన్ని అణగదొక్కేందుకు యత్నించారు

- అన్నా రామకృష్ణ యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో రాజకీయంగా బలమైన కుటుంబంగా గుర్తింపు పొందిన అన్నా కుటుంబాన్ని ఎలాగైనా అణచివేయాలన్నా కుట్రతో తెరచాటు రాజకీయాలు చేయడంతో ఆత్మాభిమానాన్ని చంపుకోలేక వైసీపీకి రాజీనామా చేస్తున్నానని అన్నా రామకృష్ణ యాదవ్ తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ వద్దకు తన అనుచరులు వందలాది మంది చేరుకొని నినాదాలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థలో రాజీవ్ నగర్ గ్రామపంచాయతీ విలీనం కాక ముందు నుండి జీవకోన ప్రజలతో మమేకమై జీవించామని, అక్కడి ప్రజలతో తమ అన్న కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని, ప్రజలతో సమీక్షించిన తర్వాతే వైసిపికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. తాము అడగకపోయినా మేయర్ పదవి ఇస్తానని ఆశ చూపించిన వ్యక్తి నేడు తమ కుటుంబ ప్రాబల్యం తగ్గించే విధంగా నీచ రాజకీయాలు చేస్తున్నారని తమ సామాజిక వర్గంతోనే తమను తిట్టిస్తూ, ఐక్యంగా ఉన్న తమను వేరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నా రామచంద్రయ్య మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల



మాట్లాడుతున్న అన్నా రామకృష్ణ యాదవ్

కాలంలో ఎన్నడూ లేని విధంగా తమ కుటుంబంపై అణిచివేత ధోరణిని గమనించామని, ఇందుకు నిరసనగా రాజీనామాలు చేశామన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాటలకు, ఆయన ప్రవర్తన శైలికి తీవ్ర వ్యత్యాసం ఉందని, తిరుపతిలో మాదకద్రవ్యాల వినియో గాన్ని అడ్డుకున్నది.. నేడు అమ్మకాలకు ప్రోత్సహిస్తోంది వారు కాదా? అని ప్రశ్నించారు. పదవుల కోసం దిగజారి పోయే వ్యక్తిత్వం తమకు లేదని, కార్పొరేటర్ పదవులకు కూడా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే జీవకోనలో పదవి గెలుచుకోవాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే తమ కుటుంబం పై చూపుతున్న అణిచివేత ధోరణికి నిరసనగా నేడు దాదాపు 300 మంది మూకుమ్మడిగా రాజీనామా చేశారన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచి అన్నా మల్లీశ్వరి, మాజీ ఎంపిటీసీలు శేఖర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, బాలిరెడ్డి, చిరంజీవి, బుజ్జమ్మ, మునస్వామి యాదవ్, ఆదికేశవులు, అన్నా నారాయణ పాల్గొన్నారు.

రేపు తల్లిపాల నిధి కేంద్రం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మెటర్నటీ హాస్పిటల్ పరిసరాల్లో తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల నిధి కేంద్రాన్ని (రోటరీ హ్యూమన్ మిల్క్ బ్యాంక్) బుధవారం ప్రారంభిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఛైర్మన్ టెంకాయల దామోదరం ప్రకటించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ కారణాల వల్ల తల్లిపాలకు నోచుకోని సుమారు 8 లక్షల మంది చిన్నారులు ఉన్నారని, వీరంతా పోషకాహార లోపానికి గురవుతూ అనారోగ్యాలకు గురై శిశు మరణాలు సంభవిస్తు న్నాయన్నారు. శిశు మరణాలను తగ్గించే సంకల్పంతో రోటరీ గ్లోబల్ గ్రాండ్స్, గ్రీన్ టౌన్ రోటరీ క్లబ్, మలేషియా వారి సౌజన్యం అనలైజర్ తో కూడిన తల్లిపాల నిధిని మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో ప్రారంభిస్తున్నామన్నారు. ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ కుమార్ భాస్కర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నరసింహులు వస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ కిషోర్, డాక్టర్ ఆసిఫ్ హేమచందర్, సోము రవికుమార్, మట్టా పురుషోత్తం రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, కరుణానిధి చిరిపిరెడ్డి, రాజేష్ కుమార్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

మధుపై అవినీతి నిరూపణకు సిద్ధం: వెంకటసుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసిన అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధమని టిడిపి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనతో పాటు చంద్రబాబునాయుడు, లోకేష్ బాబు పై మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ జీవితం ముగుస్తుందనే ఆందోళనలో మధు ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి ఆయనకు లేదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో అటవీశాఖ అనుమతులు ఎందుకు తీసుకు రాలేదని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రశ్నించారు. ఇక శ్రీకాళహస్తిలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగానే శ్రీకాళహస్తికి వచ్చిందనీ, ఆయన ఘనత కాదన్నారు. చిల్లర రాజకీయాలు చేయవద్దని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హితవు పలికారు.



మీడియాతో మాట్లాడుతున్న బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

ఇక రాజీవ్ నగర్ లో అ క్ర మా లు నిరూపించడానికి తాను సిద్ధమేనని సుధీర్ రెడ్డి సవాల్ విసి రారు. మాడ వీధుల్లో భూగర్భ విద్యుత్, లైటింగ్ పేరుతో బియ్యపు మధు రూ.కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రమాణం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. బియ్యపు మధు చేసిన అక్రమాలు నిరూపిం చడానికి తాను సిద్ధమన్నారు. టీడీపీ నేతలు పాల్గొన్నారు.

తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ

పజాశక్తి - పుత్తూరు టౌన్ : 2వ తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను చిత్తూరు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో పుత్తూరులోని గణేష్ తైక్వాండో అకాడమీలో సోమవారం నిర్వహించారు. ఈ టెస్ట్‌ను చిత్తూరు డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ తైక్వాండో అకాడమీ సహకారంతో నిర్వహించగా, ఈ టెస్ట్ లో పుత్తూరు చెందిన 15 మంది క్రీడా కారులు పాల్గొన్నారు. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌ను సీడీటీఏ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దిపట్ల చంద్రశేఖర్ ఆదేశాలమేరకు అధ్యక్షులు టి ధనంజయులు ఆధ్వర్యంలో పుత్తూరులో తైక్వాండో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ తైక్వాండో అభివృద్ధికి పాటుపడుతున్న వి గణపతి దాస్ అలియాస్ (గణేష్) సహకారంతో టెక్నికల్ ఆఫీసియల్స్ బి శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ టెస్ట్‌లో పాల్గొన్న క్రీడాకారులు అందరూ అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ఉత్తీర్ణులు కావడానికి కోచ్‌లు డి



ఉత్తమ ప్రతిభ చూపి సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు

లోకేష్ , గౌతమ్, డి షణ్ముఖ పృథ్వి ఎంతగానో సహ కరించారు. విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ నేటి సమాజం లో అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి ఇలాంటి ఆత్మ రక్షణ విద్యలలో తప్పని సరిగా శిక్షణ పొందాలన్నారు. శిక్షణ పొందిన వారు తమను తాము రక్షించుకోవచ్చని తెలిపారు. విద్య ,ఉపాధి అవకాశాలు మెండుగా పొంద వచ్చునన్నారు.

క్రైం న్యూస్

నాటు సారా పట్టివేత

వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: పోలీసులుకు అందిన ముందస్తు సమాచారం మేరకు డిఎస్‌పి పర్యవేక్షణలో సిఐ మస్తాన్ వల్లి, ఎస్ఐ ఈశ్వరయ్య తమ సిబ్బందితో కలిసి చింతగుంట గ్రామ పంచాయతీ సిద్దు గారిపల్లి గ్రామ సమీపంలో నాటు సారా తయారు చేస్తున్న ప్రాంతాలలో మెరుపు దాడులు చేశారు. ఈ దాడిలో 2,500 లీటర్ల బెల్లం సారా ఊట, 250 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య సోమవారం తెలిపారు. నిందితుడు ఈశ్వరయ్య పట్టుబడుగా, మరొక నిందితుడు పారిపోయాడని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



పశువైద్య శిబిరంలో సలహాలు, సూచనలు ఇస్తున్న వైద్యులు

శ్రీజ డెయిరీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని కోటకాడపల్లి పంచాయతీ తడికల చేనుపల్లి లో శ్రీజ డెయిరీ ఆధ్వర్యంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. డెయిరీ వైద్యులు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. పాలు నాణ్యత, దిగుబడి, పాలు రేటుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. రైతులకు సబ్సిడీ ధరలకే ఫీడ్ మందులు అందిస్తామని మేనేజర్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీజ డెయిరీ శుభకార్యాలకు అవసరమైన పాలు, పెరుగు, నెయ్యి , స్వీట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సూపరు వైజర్ నాగరాజు, పాలమిత్ర చిన్నపరెడ్డి, పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ కూరగాయల సాగుపై అవగాహన

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంటు విక్రమ్, ఎపిఎం ఇందిరా ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఐసిఆర్‌పి ఆశ, రజిని, రేవతి, మునిశేఖర్, బిఎన్ కండ్రిగలోని పలు గ్రామాలు నీర్పాకోట, ఆలతూరు, గాజుల పెళ్లూరు, బిఎన్‌కండ్రిగ రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో పలువురు రైతులకు కూరగాయలు, వరి పంటలను ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని విందూరు, రామలింగాపురం, సంతదాసుపల్లి పంచాయతీలలో మండల టిడిపి నాయకులు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తమ మ్యానిఫెస్టోలోని పథకాలు వివరించారు. ఈ సందర్భంగా టీడీపి ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ పేదలకు పెన్షన్‌ను కూడా ప్రభుత్వం అందించలేని స్థితిలో ఉందన్నారు. దీనికి కారణంగా టీడీపియే అని బురదం చల్లడం తగదన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర రెడ్డి , కొండూరు వెంకటేశ్వర్లు రాజు,ఎగిరేడ్డి మల్లికార్జున్ రెడ్డి, బొమ్మిరెడ్డి పెంచల రెడ్డి, దొడ్డగ నారాయణ రెడ్డి, పట్టాభి రెడ్డి, రామలింగారెడ్డి, కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

రామచంద్రాపురం: సోమవారం 'మీ ఇంటి వద్దకు మీపులివర్తి నాని', బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' లో భాగంగా తిరుపతి రూరల్ మండలం, పైడిపల్లిలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ ఎన్నికల్లో తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని, మురళీధర్ రెడ్డి, భాను, ప్రతాప్, రాందాస్ బాలయ్య,చంద్రమౌళి రెడ్డి ఈశ్వరయ్య, కాంతయ్య, విజయ్‌కుమార్, నరసింహులు, సురేష్, సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: మున్సిపాలిటీ 3వ క్లస్టర్ల ఇంచార్జ్ ఎన్. ఎన్ ధనపాల్ ఆధ్వర్యంలో బీసీ సోదరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరవాత 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు, పుత్తూరు మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్, మాజీ వైస్ ఛైర్మన్ ఏం ఎస్ కరుణకరన్, డి ఎస్ గణేష్, మాజీ ఛైర్మన్ బి ఆర్ యుగంధర్, 4 వ వార్డ్ కౌన్సిలర్ కేశవ ఆచారి, 10వ వార్డ్ ఇంచార్జ్ డి జి ధనపాల్, 1 వ వార్డ్ ఇంచార్జ్ సంతోష్, 5 వ వార్డ్ ఇంచార్జ్ ఏలుమలై రెడ్డి, 2 వ వార్డ్ ఇన్చార్జ్ బల్రెడ్డి, 3 వ వార్డు ఇంచార్జ్ ఎస్ కేశవ, చీర్ల మోహన్, శ్రీనివాసులు, నబీ మస్తాన్, సోము, ఇళయరాజా తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు: ఆమందూరు గ్రామపంచాయతీలో బూత్ నంబర్ 210 లోటిడిపి నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. తమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుణ యాదవ్, రాచేటి సుబ్రహ్మణ్యం తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ ఊటీ చంద్రశేఖర్ యాదవ్, గురశాల మని, నవీన్ యాదవ్, గోపి, అశోక్, గణేష్, సుధాకర్ యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పలువురికి హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలు, వికలాంగులకు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, డిఎస్పి ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థలో పనిచేస్తున్న ముస్లిం మహిళలకు రంజాన్ కానుకగా పట్టుచీరలు, పండుగ సరుకులు అందించారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో 147 నెలలుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆర్డీఓ, డిఎస్పి కొని యాడారు. ఆ సంస్థ నిర్వాహకుడు మునీర్ బాషాను ఈ సందర్భంగా అభినందించారు.



రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బీమా చెల్లింపులో నిర్లక్ష్యం తగదు: ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు:

కుటుంబానికి దూరమయిన వ్యక్తి కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదన్న కారణంతో ప్రభుత్వాలు అమలు చేస్తున్న బీమా మొత్తాన్ని చెల్లించడానికి అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని సత్యవేడు ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. వ్యక్తి మృతి చెందితే దహన క్రియలకు తక్షణం రూ 10 వేలు చెల్లించాల్సి ఉంటే, రాష్ట్రంలో ఎన్నికల కోడ్‌ను కారణం చూపి బాధిత కుటుంబాలకు నేటికీ తక్షణ సాయాన్ని అధికారులు అందివ్వలేదన్నారు. నారాయణవనం మండలం చిత్తూరుకండ్రిగ బాలయ్య (బీసీ), కేవీబీ పురం మండలం పెరిందేశం వెంకటేశం (ఎస్సీ), పిచ్చాటూరు మండలం నీరువాయి షణ్ముగం (ఎస్సీ)లు పేదవారేనని, 50 సంవత్సరాల లోపు వారే అని వ్యక్తి మృతితో మానసికంగా, ఆర్థికంగా ఆ కుటుంబం ఎంత కష్టపడుతుందో అధికారులు అర్థం చేసుకోవడం లేదన్నారు. వెంటనే అందించాలని కోరారు.

కుంభకోణంపై చర్యలు తీసుకోవాలి: రజనీకాంత్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్–1 పరీక్షల్లో అక్రమాలకు పాల్పడి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకొని, కేసు నమోదు చేయాలని తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, తిరుపతి పార్లమెంటు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో సోమవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు గాలి పవన్ చౌదరి, లోకేష్, ప్రసన్న, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయికుమార్ గౌడ్, కోబాక లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో రాజకీయాలు తగదు: రవినాయుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జగన్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలపై బురద చల్లడానికి కొత్త ఎత్తులు వేస్తోందని, అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులకు తప్పుడు సమాచారం ఇచ్చి కుట్ర రాజకీయాలు చేస్తోందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా పెన్షన్ ఇవ్వకూడదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో వాలంటీర్లు వద్ద పింఛను పంపిణీ వద్దని ప్రత్యామ్నాయం చూపాలన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత నాయకులు ఆర్పీ శ్రీనివాసులు, తోటవాసు, కరణం సందీప్, రఫీ పాల్గొన్నారు.